## ఆడదాని పూసులేకుండా

"నూతన యుగాదిని వ్రాయడానికి దొరగపుచ్చుకునే నీయొక్క కలం పోకడవుందే అది తాతలనాటి పాతఫక్కీని కాకుండా ఏదో కొత్తపుంత తొక్కాలోయి" అన్నాడు చదివేమిత్రుడు చండ శాసనుడు. అంటే ఆ పద్ధతి కాస్తంత చూపిస్తే అల్లుకు పోతా నన్నాడు వ్రాసే మొండితల బసవన్న. "ఈదాకా వ్రాసేసిన ప్రభాంధాల్లోనేకాదు, కధల్లోనేకాదు, గేయాల్లోనేకాదు, అన్నింటా కామినీ గోష్ఠి తలపుచ్చిన కుక్కఅఱపులా వినవస్తూవచ్చింది. ఈ పైనుంచి అలాంటి శబ్దం వినబడకుండా అలాంటిరూపం కన బడకుండా ఒకటేదైనా వ్రాసి నూతన శకారంభం గావించాలని నాయొక్క అభిప్రాయం, నా అభిప్రాయం అంటే తెలుసునా నీకు? బహుజనాభిప్రాయం అన్నమాట. అందులోనూ నారీ జనాభిప్రాయం అన్నమాట. వాళ్లుకూడా అక్కడక్కడ అను కోవడం వింటూవచ్చాను." అన్నాడు చండశాసనుడు. ఆ మాటకు మొండితల బసవన్న "ఆడదాని పూసురాకుండా" ఒకకథ వ్రాయమంటావు. అంతేనా! ఆ కధలో సారస్వతంలో ఒక నూతన యుగము ప్రారంభించినట్లుంటుంది అంటావ్" అన్నాడు. మిత్రుడు "ఊఁమతే. ఎందాకావ్రాశావు? ఏం? కుదిరిందా ఆలోచన?" అన్నాడు.

అంతకుముందే వ్రాసేసేడు వ్రాయసగాడు—"చూడు!" అన్నాడు. "కందర్పుడికి కాకిరూపిచ్చాను" అన్నాడు. "శరీరం లేనివాడికి ఏరూపం ఇస్తేనేమి కాకిరూప మిచ్చాను" అన్నాడు. "మన్మధుడు కాకి అయితే, కాకిని చిలక తన మీదెక్కించు కోదుకదా అంచేత కాకిరూపం పొందిన మన్మధుడు చెట్టుమీద

వాలి చెట్టుమీదే వుండి చెట్టుమీదే "కాకాకా!" అని అఱవాలి. కాకి అఱిస్తే చెట్లుచిగిరించవు. కోకిల అరిస్తే చిగిరిస్తాయిగాని. అంచేత ఆ చెట్టు ఆకులు రాల్చిరాల్చి మోడై ఒంటిగా ఉండి పోయి యుంటుంది కొన్నాళ్ళకు. చెట్టుమోడుగా వుంటే మలయ మారుతము రాదు. ఏదో వెఱ్ఱిగాలి వేస్తుంది ఆవిగా. మరిన్నీ మరిన్నీ ఆలాగే అంతా పెద్ద సహారాయెడారిగా వుండిపోతుంది. ఆ యెడారిలో ఆ వొక్క-మోడూ, ఆ వొక్క-మోడుమీద ఆవొక్క- కరిమొద్దు మాలకాకి రూపుగొన్న మదనో మన్మధోమారః— ఇత్యమరః మన్మధుడూ మండి యింకా బుగ్గిఅవుతూ వున్నట్టు ప్రచండమార్తాండుడిక్రింద కాకాకా అంటూవుంటాడు. తాగడానికి నీళ్లులేకుండా కాదుమరీ?"—అన్నాడు.

"అవునుమరి కాదుమరీ!" అన్నాడు చండశాసనుడు, బొబ్బిలి పాటలో బళాబళీఅన్నట్టు.

"దాంతో రతిచచ్చింది" అన్నాడు వ్రాసింది చదువుతూ వ్రాయసగాడు. "రతిఅంటే ఆడది కాదుకదా? వ్రతభంగం కానీకు." అన్నాడు మిత్రుడు. "రతిఅంటే ఆడదికాదు. అది ఒకానొక కార్యంపేరు." అన్నాడు వ్రాయసగాడు. "ఆలాగా! ఆసిపీళ్ళ తల్లిసిగతరుగ! శరీరంలేని మగమన్మధుడికి ఏలాగైతే అపురూపమైన రూపం యిచ్చి, "కంతుజయంతవసంతు" అవి ప్రేలేరో కార్యంపేరిటి శబ్దానికి కళ్ళెట్టి ముక్కెట్టి గడ్డంక్రింద బెల్లం పెట్టి.—" అని మిత్రుడంటూంటే వ్రాయసగాడు "పప్పెట్టి బువ్వెట్టి, చేతిపొడూగునా బాహుమూలంలో కంటా కితకితలెట్టి—" అని కధకుడు అంటూంటే "ఆసి పీళ్ళింట బటారంగాను ఎంచక్కటి శబ్దాన్ని మతిమాలిన స్త్రీగాచేసి వియోగం గల్పించారూ!" అని మిత్రుడన్నాడు.

వ్రాయసగాడు "ఆట్టే స్త్రీఅనే శబ్దాన్ని రానీకుమరి— పొరబాటున కథలోపడిందా అంటే ఈ శకారంభం వానాకాల విద్యారంభం అయిపోతుంది" అని మిత్రుణికాషన్ఇచ్చికామోష్ గావించాడు.

మిత్రుడు లోలోపలే "వీడికుట్రగూల! ఆడదాని వూసు లేకుండా కథ వ్రాయగలుగుతున్నాడు! వీడికుట్రగూల!" అని విస్తుపోదొడగేడు.

"గుంటనక్క అయింది" అని చదివేడు వ్రాయసగాడు. అంతకంటె వంటలక్క అంటే మేలేమో" అన్నాడు మిత్రుడు. "ఓహో మొత్తం మీద సైంధవులడ్డుగాడిలాగున్నావే? ఏలాగో స్త్రీ పాత్రను నాకు తెలీకుండా నా బుఱ్ఱకెక్కించే టట్టున్నావు— చావు తరువాత అనుకరణం గుంటనక్క అయిపుగాని వంటలక్క అయిపుగాదు. మనంచస్తే మనవంటలక్కలు మతోఇల్లు చూచుకుంటారు. గుంటనక్కలు వదలిపెట్టవు" అన్నాడు వ్రాయసగాడు. "అంటే రతియొక్క మారణహోమం అయిన వెంటనే సహారా యెడారి రుద్రభూమిగా కూడా పరిణమించి, పైనిమాల కాకి కాకాకాలు చుట్టూవరళ్ళ పరువుళ్ళు తప్ప వేజేరాగం, తాళం, నృత్యం, అభినయం, హావంభావం, హాసం, వేసం, రంభాద్యప్స రసోగణవిలాసంలేదు అన్నమాట. అదేనా నీభావం" అని అడిగేడు మిత్రుడు. "గ్రహించేవే యిప్పటికైనా" అన్నాడు వ్రాయసగాడు.

"అబ్బ తలకాయ నొప్పిఎత్తుతోందోయి! కాస్తంత అలా తిరిగి వచ్చి మళ్ళీ కథలోపడదాం రా!" అన్నాడు మిత్రుడు.—"అలా మధ్యలోవెడితే కథ సాగుడు తెగిపోతుందిరా బాబా! నేనురాను" అన్నాడు వ్రాయసగాడు.

ఏలాగైతేం కాయితాలక్కడ పడేయించి వ్రాయసగాణ్ణి చెయ్యిపట్టుకుని లాక్కొపొయ్యేడు "కాన్సేపు తిరిగివద్దా" మంటూ మిత్రుడు.

* * * * *

వెడుతూవున్నారు ఇద్దఱూ రోడ్డమ్మట అవీ యివీ చూస్తూ. బయ్యిమని విజ్‌విజ్‌విజ్ విర్‌విర్‌మని ఒక మోటారుకారు వాళ్ళిద్దరికీఎదురై వాళ్ళపక్కనుంచిపోయింది. అందులో ఒక మ్మాయి కూర్చుంది. మంచికళ్ళు ఆ అమ్మాయివి. స్త్రీజాతి గుణ గణాల్లో నూటికి ఎనభైయోవంతుగా అందం అనే గుణమే అమరివుండే పదారేళ్ళ పడుచుపిల్ల. టకీమని చిత్రంగా చూచింది.

చూచింద అంటే ఆ చూపుల్లో ఎదరచూపులెలాగన్నా కలిసిపోకమానవు—రెప్పలురెప్పలు మరికొంచెం మరికొంచెం పొడుగ్గా తలవెండ్రుక అంత వుండివుంటే ముళ్ళడిపోవలసిందే! అందుకే కనురెప్పలు అంత ఎదుగూపొడుగూలేని అంగుళంలో దశాంశహ్వాన్వాలుగాపెట్టి వాటిచాటేవచ్చే మాయదారిచూపులు మైళ్ళకొద్ది ప్రసరింపజేసినా యిబ్బందిలేకుండా వుండేటట్టు చేశాడు సృష్టికర్త.

కారుస్పీడ్‌లో తగ్గకుండా వెళ్ళిపోయింది. రచయిత అన్నాడు "వండర్‌ఫ్యుల్‌బ్యూటీ!" అన్నాడు. చండశాసనుడు "అదేకూడదనిపని!" అని వెనక్కిచూశాడు. వాడికళ్ళల్లో కారు దుమ్ముకొట్టి కళ్ళుకప్పడిపోయినయి. "మఱినీవెందుకుచూశే" వన్నాడు రచయిత. "కారునెంబరుకోసం" అన్నాడు చండ శాసనుడు. "ఏం? ప్రోసిక్యూట్‌చేస్తావా ఆ కార్ ఓనర్ని నీ కళ్ళలో కళాదుమ్ముకొట్టింది" అని అడిగేడు రచయిత.

"అదికాదు ఆ కారుమ బట్టి ఆ పిల్లను ఆనవాలుబట్టి నీ వేకాకిగా కారులో తిరగడానికి కారణం ఏమిటి ?" అని అడుగుతాను అన్నాడు చండశాసనుడు. రచయిత "మన్మధుడు కాకిరూపు దాల్చిన తరువాత నేనే కాకినిగాక ఏమౌతాను ?" అని చెప్పే స్తుందిఅన్నాడు. "చెప్పేస్తుందీ ? చెప్పేస్తుంది !"

"నీ కథ అప్పుడే ఆమె చదివినట్టుగానే డచ్చాలు కొడు తున్నావు. ఈ పాటికి చదివివుంటుంది. మీయింటికేనా ఏమిటి వెడుతూవున్నది ?" అన్నాడు. చండశాసనుడు "ఆ ! మాయింటికే" అన్నాడు రచయిత.

"మీ యింటికిప్పుడు వెడుతూ నీ కథయిప్పుడు చదువుతూ ఆ పైనుంచి ఏకాకిగా తిరగాలిగాని అంతకుముందునుంచీ ఎందుకు ఏకాకిగా తిరగడం" అని అడిగేడు విషమప్రశ్నగా చండ శాసనుడు.

"ఆ భావంనాకు చెప్పిందే ఆ పిల్ల" అన్నాడు రచయిత. "అయితే నేనుకాదు ?" అన్నాడు మిత్రుడు. "నీ మోహం నీవు నన్ను ఇనైన్ప్రరుచేయడం కూడాను" అన్నాడు రచయిత. "అంత అందమైనపిల్ల వెళ్ళి వెళ్ళి మన్మధుణ్ణి మాలకాకిగా చేస్తుందీ అంటే నేను నమ్మను" అన్నాడు మిత్రుడు, "నా ముందు వాడు మాలకాకి అందివోయి" అన్నాడు రచయిత. "దానిమీద వ్రాసేవా యీ కథంతా ? ఊఁ"

"ఆడదానియూసులేని యీ కథకూడా బ్యాక్‌గ్రౌండులో అందమైన ఆడది ఒక్కర్తెవుంది అన్నమాటే" అన్నాడు మిత్రుడు. "అదిలేంది ఏకథానడవదనుకో" అన్నాడు రచయిత. "అయితే సహారాయెడారి రుద్రభూమిఅయి ఆ పైని మళ్ళీ

నందనవనం అయిందా ?'' అని అడిగేడు మిత్రుడు. "ఆ కథలో ఇంక నందనవనం గిందనవనం రాదు. ఆ కాకిరూపుదాల్చిన మన్మధుడు ఆఁ అని దీర్ఘంకూడా తీయలేనంత దప్పికగొన్న వాడౌ కుంభూ " క్కక్క్ '' అని కంఠమ్ముడి ఇగుర్చుకుపోయి గతిస్తాడు. పాపం !''

.... .... .... .... ....

## కలి మాయ

సాయంత్రం !—సుకుటుంబరావు ఇక్కడ 'సు'కు 'కుటుంబ రావు'కు మధ్య చుక్కపెడితే 'సు' ఇంటిపేరు కావచ్చు; పెట్టకపోతే పేరుకు 'సు' మంచి అనే అర్థం ఇస్తూ విరాజిల్ల వచ్చు. సర్వసాధారణంగా మధ్యను చుక్కలేకుండానే పిలవ బడతాడు ఆయన ఏక ఊపిరిని " సుకుటుంబరావుగారూ ! '' అని.

ఈ సుకుటుంబరావు వయస్సు అరవై పై మీటి, ఎలా చూచినా వృద్ధుడని అనుకోవలసిన వాడైనాడు. ఒక దశ గడచే లోపల. ఈ వృద్ధప్రపితామహునకు ఒక అపూర్వమైన ఉద్దేశ్యం. ఒక సాయంత్రం అట్టే తట్టి. ఇట్టె బజారుకు వెళ్ళి, భార్యకు తెలియకుండానే తాను తెచ్చుకోదలచిన సరుకులు తెచ్చుకుని తిన్నగా మేడమీదకు వెళ్ళిపోయి దాచేసేసి కిందకువచ్చి, రాత్రి ఎనిమిదింటికి మామూలుగా భోజనం చేసుకుని తిరిగి మేడ మీదకు తన గదిలోకి రాత్రితొమ్మిదిన్నరకు ఎప్పటిలాగ ఏమీ ఓపికలేనివానిలా మేడెక్కిపోయి తన పడగ్గదిలో ప్రవేశించాడు.

సుకుటుంబరావు భార్య, అలా తన భర్త ఏదో మామూ లుగా వెళ్ళివచ్చారు సాయంత్రం వాహ్యాళికి అని " ఎక్కడికి